# 12. గృహనిర్వహణ

**ఆహారము, వస్త్రము మరియు గృహము ఇవి మన ప్రాథమిక అవసరాలు. మనము మన కుటుంబంతో ఒక భవనంలో నివసించడం ప్రారంభిస్తాము. మరియు మన మధ్యలో ప్రేమ మరియు ఆప్యాయతతో ఈ గృహము ఇల్లుగా మారిపోతుంది. ఇంటి సౌలభ్యము మరియు అందమైన అనుభూతి కలుగుతుంది. దీనికోసం మనము ఇల్లును మనకు అనువుగా చూసుకోవడం ముఖ్యమైనది.**

**ఉద్దేశ్యం**

- విద్యార్థుల పూర్వజ్ఞానము తెలుసుకోవడం
- రోజువారి పనుల గురించి తెలుసుకోవడం
- గృహము యొక్క అంతర్గత విషయాలను తెలుసుకోవడం
- ఇంటిని శుభ్రపరచడం గురించిన విషయాన్ని తెలుసుకోవడం

**ఆక్టివిటి-1 :** ఇల్లు లేదా గృహము అనే పదమును బోర్డు పైన రాసి మైండ్ మ్యాప్ చేయించాలి.

**రండి చర్చిద్దాము :**

1. మీరు మీ ఇల్లుని శుభ్రము చేస్తారు కదా! ఎందుకు మరియు ఎలా చేస్తారు?

2. ఇల్లు మీకు ఎందుకు అవసరం?

3. ఇంటిలో లేదా బయట ఉండే ప్రాంతాలు ఏమిటి?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

ఇల్లు మనకు ఆశ్రయం ఇవ్వడమే కాకుండా భద్రత మరియు ప్రేమానురాగాల అనుభూతిని కూడా కలిగిస్తుంది. ఇది కుటుంబ సభ్యులందరికి భౌతిక మరియు భావోద్వేగ అవసరాలను పూర్తి చేస్తుంది. ఇల్లు పిల్లలను మరియు వృద్ధులను ప్రేమించడం, గౌరవించడం, స్నేహము, ఆరోగ్యముతో ధర్మము, క్రమశిక్షణ మరియు బాధ్యత కోసం ప్రాథమిక విద్యను అందిస్తుంది. ఇక్కడ ప్రేమతో నివసించడం, వివిధ వేడుకలను మరియు కుటుంబం యొక్క వేడుకలను ఒకే దగ్గర జరుపుకునే ప్రదేశం.

**ఆక్టివిటి-2 : బుట్టతో ఆట**

పెద్ద సమూహంలో విద్యార్థులందరికీ చీటీ ఇవ్వాలి. వారికి వచ్చిన చీటీలోని పదముకు సంబంధించిన

వాక్యమును చెప్పమనాలి. ఒకవేళ తదుపరి విద్యార్థికి అదే పదము పొందినట్లయితే తను స్వంతంగా ఏదైనా వాక్యం చెప్పవచ్చు. ఈరకంగా ఈ బుట్ట అందరి మధ్యలో తిరుగుతుంది మరియు విద్యార్థులందరు కూడా ఈ ప్రక్రియలో పాల్గొనాలి.

**ఆక్టివిటీ-3 :** చీటీల సహాయంతో విద్యార్థులందరూ దిన శుభ్రత, వార శుభ్రత మరియు ప్రత్యేక శుభ్రతకు సంబంధించిన విషయములపై మాట్లాడకుండా రోల్‌ప్లే చేయమని చెప్పాలి. మిగతా సమూహంవారు ఈ విషయం గురించి చెప్తారు మరియు ఎలా ఎందుకు చేయాలి అనే విషయంపైన చర్చించాలి. ఒకవేళ పరిశుభ్రత యొక్క విషయంలో ఏదైనా అంశములను మర్చిపోతే అవి కూడా జోడించవచ్చు.

**ఆక్టివిటీ-4 :** ప్రతి ఇంటిలో టాయిలెట్స్ ఉండవలసిన అవసరం ఎందుకు ఉంది? ఈ విషయంపై తరగతిలో చర్చించండి.

**కఠిన పదాలు :** క్రమశిక్షణ, ఆశ్రయము, వారశుభ్రత, వార్షిక శుభ్రత, ప్రత్యేక శుభ్రత